


# నవభూమి వరంగల్

అనుబంధం

04 ఏప్రిల్,2025 శుక్రవారం పేజిలు:8

www.epaper.navabhoomi.in


### యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని

# సద్వినియోగించుకోవాలి

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గడువులోగా పూర్తిచేయాలి
- ఆదాయ,కులధ్రువపత్రాల జారీని వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 3** యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు.గురువారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలో ఎంపిడిఓ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, ఆర్థికస్థితిని మెరుగుపరుచుకునేందుకు యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈపథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి గల వారు ఆన్ లైన్లో హెచ్ టి టి పి ఎస్బీ//టీజి ఓ బి ఎం ఎం ఎస్.సీ జి జి.గౌట్.ఇన్లో దరఖాస్తు చేసుకొని,అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలో అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్లమార్కింగ్ ప్రక్రియ, మోడల్ ఇంటినిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం అదే మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పరిశీలించారు. ఈసందర్భంగా ఆదాయ, కుల ధ్రువపత్రాల జారీకి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఈధ్రువ పత్రాల జారీలో వేగం పెంచాలని, త్వరిత గతిన జారీ చేయాలని సూచించారు.ఈతనిఖీలో కలెక్టర్ వెంట ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ మోసిన్ ముజ్తబా, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మారాజు ముఖ్యమంత్రి



2

### బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని

# అప్రతిష్టపాలు చేస్తున్నాయి

- హెచ్‌సీయు భూములపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయం చేస్తున్నాయి
- మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం శ్రీహరి
- ఆ భూములు ప్రభుత్వానివేనని హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది
- రాష్ట్రానికి అప్పులు పుట్టే పరిస్థితి లేదు



**జనగామ .నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 3** కేంద్రం అధికారంలోనీ బిజేపి పార్టీ, రాష్ట్రంలోనీ ప్రతిపక్షంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి విమర్శించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కేంద్ర మంత్రులు పరిపాలనపై కనీస జ్ఞానం లేకుండామాట్లాడుతున్నారనిఆరోపించారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొనీ మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 90లక్షల రేషన్ కార్డులు ఉండగా 2కోట్ల 81లక్షల 50వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, ఇప్పుడు కొత్తగా వచ్చిన దరఖాస్తుల ద్వారా మరో 10లక్షల కొత్తరేషన్ కార్డులుమంజూరుకానున్నాయని మొతంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల10లక్షల మందికి లబ్ది చేకూరనుందని తెలిపారు. ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున మొత్తం బియ్యం పంపిణీకి13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని అందులోరాష్ట్రప్రభుత్వ వాటా 8వేల కోట్లు అయితే కేంద్ర ప్రభుత్వ వాటా 5వేల500కోట్లని తెలిపారు.1కిలో40 రూపాయలయితే 30రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తే 10రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని కేంద్ర మంత్రి బండి.సంజయ్ మాట్లాడుతున్నాడని మండి పడ్డారు. కనీస అవగాహన లేకుండా బండి సంజయ్ మాట్లాడటం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా బీజేపీ ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల ప్రేమ ఉంటే దేశ వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసి వారి చిత్త శుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మంచి పని చేస్తే చేయూత ఇవ్వాలని కాని విమర్శలుచేయకూడదని హితవుపలికారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హెచ్ సీ యు భూములు ప్రభుత్వానివే అని చెప్పిన కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు ప్రభుత్వానికి కావనడంలో రాజ కీయం తప్ప మరొకటి లేదన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడికి వెళ్ళినా అప్పు పుట్టే పరిస్థితి లేదని తెలిపారు. ఆభూములను అమ్మడం ద్వారా వచ్చే డబ్బుతో పేద ప్రజల సంక్షేమానికి ఉపయోగించాలని ప్రత్నిస్తుంటే ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. గత 10ఏళ్ల కాలంలో లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందని, కాళేశ్వరం నుండి నీటిని తీసుకోకుండానే అత్యధిక సంఖ్యలో వరి ధాన్యం పడించిన్నట్లు వెల్లడించారు. 5వేల కోట్ల పూర్తి చేసే దేవాదులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యత లిస్టులో తీసుకొని పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న దేవాదులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అదించడమే ఎజెండాగా పని చేస్తున్నానని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మారాజు ముఖ్యమంత్రి

- పెద్ద,పేద అనే తేడా లేకుండా అందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ
- మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి
- ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు
- రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట







**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 3** మనసున్న మారాజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి కొనియాడారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు.ధర్మసాగర్ మండలం నారాయగిరి, ముప్పారం, ధర్మసాగర్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మాకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ కార్య క్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి లబ్ధి దారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో పేదలఆకలిని గుర్తించి ప్రతీఒక్కరి కడుపు నింపాలనే ఆలోచనతో మన ప్రజా ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరతదేశంలోనే ఏరాష్ట్ర ప్రభుత్వం చేపట్టని చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆనాడు 2రూపాయలకు కిలో బియ్యం ప్రవేశ పెట్టిన ఎన్టీ రామారావు ఎలా గుర్తుండిపోయారో ఇప్పుడు ఉచితంగాసన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కూడా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు.రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల10లక్షలమంది లబ్ధి దారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్నబియ్యం అందించడానికి13వేల 500 కోట్లు ఖర్చు అవుతుందని వివరించారు. ఇంత పెద్ద మొత్తం లో ఖర్చు చేసి, రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అందిస్తున్న సన్న బియ్యం ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాయలు కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు ఉంటాయని,.15ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తిగా ఈనియోజకవర్గంలో ఏమేమి పనులు చేశానో మీఅందరికీ తెలుసన్నారు ఎన్ని ఏళ్ళు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు కాబట్టి ఒక్కొకట్టిగా సమస్యలు పరిష్కరిస్తున్నానని తెలిపారు.గతంలోని నాయకుని లాగా ఇప్పుడు పదవులుఅమ్ము కోలేదన్నారు,ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ఇప్పటివరకుప్రతీగ్రామాన్ని,నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడం కోసమే అహర్నిశలు కృషిచేస్తున్నాననివెల్లడించారు. నీతినిజాయితీతో పని చేస్తున్నానని . రాజ కీయాలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ గ్రామ అభివృద్ధికి కలిసి రావాలని కోరారు. వచ్చే ఏడాది లోపు నియోజకవర్గంలోని ప్రతీఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత తనదేననీ హామినిచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ వరప్రదాయిని దేవాదుల ఎత్తి పోతల పథకం అని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గప్రజల ఋణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు,గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 3** సీపీపీ చైర్ పర్సన్ సోనియాగాంధీని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గురువారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా సోనియాగాంధీని ఎంపీ డా. కడియం కావ్య కలిసిన సందర్భంగా వరంగల్ నగర ప్రగతిపై చర్చించారు.

## బాధితులకు అండగా భరోసా: ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్



**మహబూబాబాద్ టౌన్ ఏప్రియల్ 03, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లాలోని భరోసా సెంటర్ ద్వారా బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు గాను, ఎనిమిది మంది బాధితులకు మొత్తం అరవై అయిదు వేల రూపాయల (65,000/-) చెక్కులను ఒకరికి కుట్టు మిషన్‌ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు, భరోసా ఇంచార్జి ఎస్ఐ ఝాన్సీ, భరోసా టీం సభ్యులు జ్యోష్ణ, సాహిత్య, జయశ్రీ, బేబీ, పార్వతి, రేణుక, మౌనికలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మంగపేట, ఏప్రిల్ 03(నవభూమి):**సెర్ప్ ఆధ్వర్యంలో మంగపేట మండలం లో రబీ సీజన్ కి సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రమణక్కపేట, తిమ్మంపేట గంపని గూడెం, కమలాపురం మండలంలోని నాలుగు ఐకేపీ కొనుగోలు కేంద్రాలను గురువారం అదనపు డిఆర్డిఓ బాల స్వామి ప్రారంభించారు. బాలస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పరచిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యం అమ్ముకోవాలని తెలియజేశారు. మధ్య దళారుల దగ్గర మోసపోవద్దని తెలియజేసినారు. ప్రభుత్వం నిర్ణయించిన సన్న రకం 2320/-, దొడ్డు రకం 2300/- ఇస్తున్నారని చెప్పినారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకానికి 500 రూపాయలు బోనస్ కల్పిస్తున్నారని ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో %ఝావీ% అప్పారావు, సీసీ జనార్దన్, మల్లీశ్వరి, తార కమిటీ సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

- ఘనంగా జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 3** దొడ్డి కొమురయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం, జిల్లాలోని హైదరాబాద్ రోడ్లో కళ్లెం కమాన్ వద్ద వెనుక బడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై,దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులలు అర్పించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. భూమి, భుక్తి కొరకు, వెట్టి చాకిరీ విముక్తి కోసం, దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆధునిక సామాజిక పోరాటాలకు మార్గదర్శి అయ్యాడన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొమురయ్య పాత్ర ఎనలేనిదని తెలిపారు.ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, బీసీ





యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరాస్వామి,కురుమకులసంఘం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది

### బిజెపి మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య



**మంగపేట, ఏప్రిల్ 03(నవభూమి):**మండల కేంద్రంలోని నరసింహా సాగర్ గ్రామంలో రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ,సన్న బియ్యం ఇస్తున్నామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటు న్నారని కేంద్ర ప్రభుత్వానిధులతోటే సన్న బియ్యం ఇస్తున్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సొమ్ము కేంద్రానికి సోకు రాష్ట్రానిధి అని అన్నారు, కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు, కార్యకర్తలు చెప్పే అసత్యపు ప్రచారాలు నమ్మవద్దని కరోనా సమయం నుండి కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో పేదలందరికీ ఉచితంగా బియ్యం ఇస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు, ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా అబద్ధాలు చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెలదీస్తుందని, ఈ పథకం ఖర్చులో మెజార్టీ వాటా కేంద్రానిది అని ఒక్కొక్కరికి 40 రూపాయలు కేంద్రం చెల్లిస్తుంది అని అన్నారు, సన్న బియ్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి పడే భారం కిలోకి 10 రూపాయలు మాత్రమేనని మీరు బియ్యం తీసుకున్న తర్వాత మీకు వచ్చే రసీదులో మొత్తం వివరాలు నమోదయి ఉంటాయని కేంద్రం ఎంత ఖర్చు చేస్తుంది రాష్ట్ర ఎంత ఖర్చు చేస్తుంది అనే విషయాలు మొత్తం వివరించడం జరిగింది, కనీసం రేషన్ షాపులో మోడీ ఫోటో కూడా పెట్టలేదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్యపు ప్రచారాలు ఎవరు నమ్మవద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో భూత్అధ్యక్షులు మధు, సోషల్ మీడియా ఇన్చార్జ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురంలో గంజాయిని స్వాధీనం ఒకరి అరెస్టు



**మంగపేట, ఏప్రిల్ 03 (నవభూమి):** మంగపేట మండలంద కమలాపురం రామన్న గూడెం క్రాస్ వద్ద 25వేల విలువైన గల 475 గ్రాముల ఎండు గంజాయి ప్యాకెట్ ని సరఫరా చేస్తున్న ఏటూరు నాగారం మండలం శంకరాజు పల్లికి చెందిన కుమ్మరి మోహన్ రావు(19) వ్యక్తిని మంగపేట పోలీసులు గురువారం పట్టుకొని అరెస్టు చేశారు. అతని నుండి ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకై జనసమీకరణ సమావేశం నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షులు

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 03** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం:ఈనెల 27న వరంగల్ లో జరగనున్న భారీ బహిరంగ సభకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యాలయంలో పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో..జన సమీకరణ నిర్వహణ అంశంకై గురువారం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాజా మాజీ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పాలకుర్తి జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల ముఖ్య నాయకులు,తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, అధ్యక్ష కార్యదర్శులు, యువజన నాయకులు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ

- నియోజకవర్గ పరిధిలోని రహదారుల అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి
- భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయగలరు
- ఎంపీ విజ్ఞప్తిపట్ల సానుకూలంగాస్పందించిన కేంద్ర మంత్రి
- వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 3** కేంద్ర రోడ్డురవాణా,రహదారుల శాఖమంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధితో పాటు వివిధ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రమంత్రికి ఎంపీ డా.కడియం కావ్య వినతిపత్రం సమర్పించారు.ఎన్ హెచ్ 163 జనగామ జిల్లా, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని నిడిగొండ, రఘునాథ్ పల్లి, చాగల్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడంతో గ్రామస్తులు వివిధ అవసరాల నిమిత్తం రోడ్డు దాటుతుండటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయనీ తెలిపారు కావున ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పాదచారులకు ఉపయోగ పడేలాగా ఆయా గ్రామల పరిధిలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను మంజూరు చేయాలని కోరారు. కొన్ని గ్రామాల్లో సర్వీస్ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు సంబంధించి భూసేకరణ కూడా పూర్తయిందని వెల్లడించారు వెంటనే సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.అంతేకాకుండా జనగామ ఆర్వోబి నుండి కరుణపురంవరకు అన్ని గ్రామాల్లో సైడ్ డ్రైనేజీలు నిర్మాణం చేశారని కానీ ఆడ్రైనేజీలోని నీరు బయటకు వెళ్లకుండా గ్రామాల్లోకి వస్తుందని, కావున డ్రైనేజీ నీరు బయటకు వెళ్లేలా నిర్మాణం చేపట్టాలని కోరారు.వరంగల్ - జనగాం ఎంట్రీ పాయింట్ వద్ద నాలుగు రోడ్లను కలిపే జంక్షన్ పాయింట్ ఉందని, అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి ట్రాఫిక్ భద్రతా చర్యలను పరిగణనలోకి తీసుకుని జంక్షన్ పాయింట్ను అభివృద్ధి చేయాలని కోరారు. ఎన్ హెచ్-163ని దాటే జనగామ సూర్యాపేట నేషనల్ హైవే వద్ద ఉన్న అప్రోచ్ రోడ్లు చాలా ఇరుకుగా ఉండడంతో వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేకపోవడంతో ఆయా పాయింట్ల వద్ద అనేక ప్రమాదాలు జరుగు తున్నాయని వివరించారు. అప్రోచ్ రోడ్ల విస్తరణ పనులు చేపట్టినందుకు సంబంధించిన నిధులను మంజూరు చేయాలని ఈసందర్భంగా అభ్యర్థించారు. భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.గనులు అడవులతో సహజ వనరులు సమృద్ధిగా ఉన్న జయశంకర్ భూపాలపల్లిలో పారిశ్రామిక కార్యకలాపాలు నిత్యం జరుగుతున్నందున ట్రాఫిక్ పెరిగి పోయి ప్రమాదాలు అధికంగా జరుగు తున్నాయని వివరించారు. ఈసమస్య పరిష్కార దిశగా భూపాలపల్లి పట్టణం చుట్టూ బైపాస్ రహదారిని 2024-25 వార్షిక ప్రణాళికలో చేర్చాలని దాని నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని అభ్యర్థించారు. దీంతో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, భూపాలపల్లిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి భూపాలపల్లి ప్రాంతం యొక్క పూర్తి ఆర్థికాభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ చాలా ముఖ్యమైనదని వివరించారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని అన్నారు. వెంటనే డి పి ఆర్ తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారని తెలియజేశారు.

## స్వచ్ఛంద సంస్థలు తప్పనిసరిగా

# రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి

- ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 3** స్వచ్ఛంద సంస్థలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నమోదు పత్రం కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు)పి%శీ%కేశ్ కుమార్ తెలిపారు.గురువారం, జిల్లాలోని జాఫర్గడ్ మండలం రేగటి తండా గ్రామ పంచాయతీలో గల ప్రజాదరణ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ (బాలుర)ను జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు.ఈసంద ర్భంగాఆశ్రమరికార్డులతోపాటుచిన్నారులకు కల్పిస్తోన్న మౌలిక సదుపాయాలు, భోజన వసతులు, వైద్య, విద్య సౌకర్యాల గురించి ఆరాతీశారు.అలాగే ఆశ్రమంలోని భోజన శాల, వంటగది, మూత్రశాలలు, వసతి గృహాలు, అధ్యయన గది, పరిసరాల పరిశుభ్రతను పర్యవేక్షించి,పిల్లలకుమెరుగైన సంరక్షణ అందించే విధంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు.బాలల న్యాయ చట్టం - 2015 ప్రకారం18 సంవత్సరాలలోపు బాల బాలికల రక్షణ, సంరక్షణ కోసం సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (నమోదు పత్రం) కలిగి ఉండాలన్నారు. అలాగే అదే మండలంలోని లక్ష్మినాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన పునరుద్ధరణ పనులను పరిశీలించి, త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం అదేమండలంలోనిఏబీతండాలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రౌండింగ్ పనులను పర్యవేక్షించారు.ఈ నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, సత్వరమే పూర్తి చేయాలని సూచించారు.ఈపరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారిని డి. ఫ్లోరెన్స్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ ఉప్పలయ్య, జిల్లాబాలల పరి రక్షణ అధికారి రవికాంత్, ప్రజాదరణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ పుష్పారాణి, తిమ్మరెడ్డి, పూజిత, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బంది కొరతపై పార్లమెంట్లో గళమెత్తిన ఎంపి




**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 3** దక్షిణ మధ్య రైల్వేలో అతిపెద్ద డిపోగా ఉన్న కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని వివిధ కారణాలతో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం పార్లమెంట్ సమావేశాల్లో కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బంది కొరతపై ఎంపీ గళమెత్తారు.గత 15 ఏళ్లలో 500 మందికి పైగా ఉద్యోగులను స్థానికత వివిధ కారణాలతో రైల్వే అధికారులు విజయవాడలోని ఒక చిన్న లోకో రన్నింగ్ డిపోకు పెద్ద సంఖ్యలో ఉద్యోగులను బదిలీ చేసారన్నారు..ప్రస్తుతం కాజీపేటలో మంజూరైన709మంది ఉద్యోగుల సంఖ్యకు కేవలం 526 మంది ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రస్తుతం మళ్లీ కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్‌కు రైల్వే184కొత్తపోస్టింగ్‌లుమంజూరు చేసినప్పటికి, పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, దీని వల్ల ఉన్న ఉద్యోగులపై అధిక భారం పడుతుందని తెలియజేశారు.ఇప్పటికే 1100 మంది ఉద్యోగులు పనిచేస్తున్న విజయవాడ లోకో రన్నింగ్ డిపోకు వీరందరినీ అక్కడకు తరలించడం ఆశ్చర్యకరమన్నారు. ముఖ్యంగా కాజీపేట, సికింద్రాబాద్ డివిజన్ పట్ల రైల్వేఅధికారులు పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తున్నారన్నారు గౌరవనీయులైన రైల్వే శాఖ మంత్రి దయచేసి సమస్యను సానుకూలంగా పరిశీలించి, కాజీపేటలోని లోకో రన్నింగ్ స్టేషన్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అవసరమైనచర్యలుతీసుకోవాలని. వరణల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్య కోరారు.

# దేవాలయానికి ప్రసాద హారతి గంటా బహూకరణ



**మహాముత్తారం ఏప్రిల్ 3 నవభూమి:** మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో ప్రసిద్ధ దేవాలయం శ్రీ బాలాజీ హేమసాత్ మహారాజ్ దేవాలయానికి 20వేల రూ" విలువైన ప్రసాద హారతిగంటను బోర్లగూడెం గ్రామ వాస్తవ్యులు, మానియా తండా కుల పెద్దమనిషి లావుడియా లక్ష్మీ రాంసింగ్ నాయక్ గారి చేతుల మీదగా వారి కుమారుడు కోడలు లావుడియా దీపిక రాజన్న అందచేయడం జరిగింది. బోర్లగూడెం గ్రామంలో గురువారం రోజు శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొూత్సవం, శ్రీ బాలాజీ హేమసాత్ మహారాజ్ జగదాంబ మాత రాము సాత్ మహారాజ్ భోగ బండారు జాతర అంగరంగా వైభవంగా దేవతలకు ప్రసాదం పెట్టడం జరిగింది. ఈ పూజా కార్యక్రమం ప్రత్యేకమైన రోజు ఈ యొక్క హారతి ప్రసాద గంటను లావుడ్య రాజన్న (ఇండియన్ బ్యాంక్ మేనేజర్ వరంగల్) బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ సమాసత్ మహారాజ్ ప్రధాన పూజారి శ్రీరామ్ మహారాజ్, పూజారి శ్రీ వెంకటేశ్వర చారి, గ్రామ పెద్దలు అజ్మీరా ఫుల్ సింగ్ నాయక్, రాజారామ్ నాయక్, ముకులోతు సీతునాయక్, భానోతు రాజు నాయక్, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాటారంలో త్వరలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కాటారం,ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:**స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు గారి 26 వ వర్ధంతి సందర్భంగా ఏప్రిల్ నెల 07/04/2025 నుండి 08/04/2025 వరకు పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు రోజుల పాటు ఉచిత కంటి చికిత్స శిబిరం,ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని నాయకులు తెలిపారు.ఈ ఒక్క కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని పరిసర ప్రాంతాలలో ఉన్నటు వంటి ప్రజలు సద్వినియోగం చేసు కోగలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుతున్నారు.

## ఏప్రిల్ 19లోపు పంచాయతీ ఉద్యోగ కార్మికుల

# సమస్యలు పరిష్కరించాలి

- ఈనెల19 తర్వాత నిరవధిక సమ్మెకు గ్రామపంచాయతీ కార్మికులు సిద్ధం కావాలి
- డిపిఓకు సమ్మె నోటీస్ అందజేసిన యూనియన్ జిల్లానాయకులు
- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 3** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూసమ్మె నోటీస్ను యూనియన్ జిల్లానేతలు డిపిఓస్వరూపకు గురువారం సమ్మెనోటీసును ఇవ్వడం జరిగినదనీ తెలిపారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా పంచాయతీలను నమ్ముకుని సేవలు చేస్తున్న కనీస వేతనాలు ఉద్యోగ భద్రత లేనటువంటి పరిస్థితి దాపురించిందన్నారు ప్రతినెల వేతనాలు రాని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రే స్వయంగా జనవరి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తానన్న హామీ నేటికి నెరవేరలేదన్నారు.గత ప్రభుత్వంలో ఇప్పటి మంత్రులు స్వయంగా కనీస వేతనాలు అమలు చేస్తానని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని ఉద్యోగ భద్రత కల్పిస్తానని 34 రోజుల సమ్మె సందర్భంగా అనేక హామీలిచ్చినారాన్నారు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలని అమలుచేస్తుందని గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లిస్తూ చెక్కులు జారీజేయుంచినప్పటికీఎస్టీవోలలో నిధులులేక నిలిచిపోయాయితప్పవేతనాలు వచ్చినపరిస్థితిలేదన్నారు.గతఆరునెలలగా ఆగిపోయిన వేతనాలు చెల్లించాలని గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51తో నైపుణ్యం లేని పనులు చేయించడం వల్ల రాష్ట్రంలో200పైనకార్మికులుచనిపోయారని తెలిపారు.ఇన్సూరెన్స్ సౌకర్యం లేక ఆయొక్క కుటుంబాలు వీధిన పడ్డాయని పంచాయతీలలో దాదాపు 90 శాతం దళితులని వివక్షతతో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయకుండా ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుందన్నారు. 51 జీవో సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని పర్మినెంట్ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగాఅనేకసమ్మెలు పోరాటాలు ధర్నాలు చేస్తున్న నిప్పుల మీద నీళ్ల చల్లిన విధంగా వేతనాలు చెల్లిస్తున్నా రన్నారు ఇచ్చేవేతనాలు కూడా 9,500 అందరికీ అందడం లేదని ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని ముఖ్యమంత్రి స్వయంగా యూనియన్తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రంలో అనేక మార్పులు తీసుకొస్తా నన్నారనీ తెలిపారు.ప్రభుత్వం గ్రామం పంచాయతీ కార్మికులలో మార్పురావాలంటే మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయ డానికి యూనియన్తో పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులతో చర్చలు జరిపించి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని యెడల ఈనెల 19 తర్వాత రోజు నుండైన రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళుతున్నామని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సమ్మెలోకి వెళ్లకముందే స్పష్టమైన ప్రకటన చేయాలని యూనియన్ రాష్ట్రనేతలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి నారోజు రామచంద్రం జిల్లా నాయకులు పగిడిపల్లి మల్లేష్ తిప్పారపు యాకుబ్ జే మహేందర్ ఆర్ కృష్ణ ఉమ్మగొని రాజేష్ రాపోలు రాజ్ కుమార్ ఠాకూర్ వివేక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## కులాల మధ్య మతాల మధ్య

# చిచ్చు పెడుతుంది బిజెపి ప్రభుత్వం

- పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క
- అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించరానిది
- భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బిజెపి మానుకోవాలి

**మంగపేట,ఏప్రిల్ 03(నవభూమి):** కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతుంది బిజెపి ప్రభుత్వం అని అలాగే అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిది అని పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మంత్రి సీతక్క అన్నారు.కార్యకర్తల పోరాట ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చినా ఏడాది కాలములో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి లతో పాటుగా అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు,బ్లాక్,మండల అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధి లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేసిన ఎస్సై

### ధన్యవాదములు తెలిపిన బాధితులు



నెక్కొండ-నవభూమి (ఏప్రిల్ 03):పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ఎస్సై మహేందర్ బుధవారం నాడు బాధితులకు అందజేశారు. వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ,ఈస్ట్ జోన్ డీసీపీ ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలో ఇటీవల మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారి దగ్గర నుంచి దరఖాస్తులు తీసుకొని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వాటిని ట్రేస్ చేసి 14 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. వీటి విలువ సుమారుగా రెండు లక్షల 50 వేల వరకు ఉంటుందని వారు అన్నారు. మొబైల్ ఫోన్లను ట్రేస్ అవుట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బంది మంజుల, నరేష్ ను అభినందించారు. ఆకస్మికంగా ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని వారు సూచించారు.

# శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.మధుసూదన్





కాటారం,ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి: కాటారం మండలం లో శ్రీపాద ట్రస్ట్ మెమోరియల్, పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం గురించి సమావేశం నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.మధుసూదన్ మాట్లాడుతూ ఏప్రిల్ 7,8 తేదీ లలో కాటారం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉచిత కంటి వైద్య ఆరోగ్య శిబిరం శ్రీపాద ట్రస్ట్ మెమోరియల్, పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని,ఇట్టి పరీక్షలలో క్యాటరాక్ ను గుర్తించి వారికి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగు తుందని,కంటి అద్దాలు కూడా ఉచితంగానే ఇస్తారని,పరీక్ష చేసిన తర్వాత హైదరాబాద్ పుష్పగిరి హాస్పిటల్ వారు ఆపరేషన్ కు అవసరం ఉన్న పేషెంట్లను ఉచిత రవాణా ద్వారా తీసుకు వెళ్లి ఆపరేషన్ అయిన పిదప తిరిగి ఉచిత రవాణా సౌకర్యాలతో ఇంటికి పంపిస్తారని తెలిపారు.వీటికి ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని,ఉచిత కంటి పరీక్షలు,కంటి ఆపరేషన్లు, అద్దాలు పూర్తిగా ఉచితంగా ఇవ్వబడినని పేర్కొన్నారు.కావున ప్రజలు ఈ సేవలను వినియోగించు కోవాలని,మండల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య ఆరోగ్య శిబిరాన్ని విజయ వంతం చేయాలని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్,కాటారం వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక, డాక్టర్ సందీప్,కాళేశ్వరం వైద్యాధికారిని డాక్టర్ సుష్మిత, డాక్టర్ కళ్యాణి అంబటిపల్లి,డాక్టర్ వినయ్ తాడిచెర్ల, మహేందర్ నాథ్ యాదవ్, ఆప్తమిక్ ఆఫీసర్స్ బూరుగు రవి,టి సత్యనారాయణ,ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి, కాటారం సీఎచ్ఓ నిర్మల,ఏఎన్ఎంలు,ఆశా కార్య కర్తలు,వైద్య సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీడి జాతర ఏర్పాట్లకై ఎమ్మెల్యే

# యశస్వినిరెడ్డి సమీక్ష సమావేశం



### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి

పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 03 వల్మీడి జాతర ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని, భక్తులు సంతృప్తిగా శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకునేలా చర్యలు తీసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశించారు.జనగామ జిల్లా పాలకుర్తి మండలం, వల్మీడి లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి వాల్మీడి జాతర ఏర్పాట్లకై ఆర్డీఓ డి.ఎస్ వెంకన్న, డిపిఒ నాగపురి స్వరూప,ఎండోమెంట్ సిబ్బందితో కలిసి ఆలయ ప్రాంగణంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ..2025 ఏప్రిల్ 2 నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న వల్మీడి జాతర లో 6వ తేదీన నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవం ఒక్కరోజే 50 వేల మంది భక్తులు సందర్శించుకునే ఈ జాతరకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పక్కగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వల్మీడి జాతర పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎటువంటి ఆటంకం కలగకుండా జాతర ఏర్పాట్లు చేయలని సిబ్బంది కి తెలిపారు.జాతర 10 రోజుల పాటు జరుగుతుందని,ఈ జాతరకు జనగామ జిల్లా స్థాయిలో భారీ ఎత్తున భక్తులు తరలి వస్తారని ఎమ్మెల్యే తెలిపారు.అదనపు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి, ఎలాంటి అంతరాయాలు లేని నిరంతర విద్యుత్, మిషన్ భగీరథ కు తోడుగా అదనపు ట్యాంకర్లు, బోరు బావులకు జనరేటర్లు అమర్చి ఆటంకాలు లేని విధంగా నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు.వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్ సహా ఫైర్ ఇంజన్ వంటి సదుపాయాలను అందుబాటులో ఉంచాలన్నారు.రోడ్ల మరమ్మతులు,రోడ్లకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మల నరికివేత, లైటింగ్ అండ్ డెకరేషన్, పారిశుధ్యం, ప్రచారం, సీసీ కెమెరాలు ఏర్పాటు, పనిచేయడానికి వచ్చే సిబ్బందికి భోజనం వసతులు, వీఐపీలకు ప్రత్యేక ఏర్పాట్లు, శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన సిబ్బంది ఏర్పాటు వంటి అనేక అంశాలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డీపీఓ నాగపూరి స్వరూప, ఆర్డీఓ డి ఎస్ వెంకన్న, సీఐ మహేందర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్, ఈఓ మోహన్ బాబు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి చౌరస్తాలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ -

# స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు తక్షణ చర్యలు

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి
- ఎమ్మెల్యేపై పాలకుర్తి ప్రజల ప్రశంసల జల్లు






పాలకుర్తి నవభూమి మార్చి03 జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మధ్యాహ్నం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు భద్రతపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ.. పాలకుర్తి చౌరస్తా నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.ట్రాఫిక్ నియంత్రణ కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.ప్రజల భద్రతే మా ప్రాధాన్యత. అధికారులే కాక, ప్రతి ఒక్కరూ నియమాలను పాటించి, భద్రతా ప్రమాణాలను అనుసరించాలని అన్నారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశించగానే..అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి, సాయంత్రానికి కొత్త స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పనులు ప్రారంభించడంతో వ్యాపారస్తులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మునుపటి పాలకులు చెప్పి మరిచిపోయేవారు. కానీ, ప్రస్తుత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చెప్పింది చెప్పినట్టుగా అమలు చేయిస్తున్నారు. ప్రజల కోసం పట్టు వదలని నాయకురాలిగా నిలుస్తున్నారు అంటూ ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఈ తనిఖీలో ప్రముఖ అధికారులు, ట్రాఫిక్ శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, స్థానికులు పాల్గొన్నారు. పాలకుర్తి అభివృద్ధిలో ఎమ్మెల్యే తీసుకుంటున్న చొరవ ప్రజలకు మరింత విశ్వాసాన్ని కలిగిస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# వాట్సాప్ వేదికగా బాధిత కుటుంబానికి గ్రామస్థుల

పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 03 జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన బెల్లంకొండ సోమయ్య ఈ నెల 25న ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందాగా,గ్రామానికి చెందిన యువకులు, మిత్రులు, కుల బాంధవులు, గ్రామస్తులు కలిసి బాధిత కుటుంబానికి వాట్సాప్ గ్రూప్ ద్వారా విరాళాలు సేకరించి రూ 56,522వేలు, క్వింటా 60కేజీల బియ్యం సేకరించి గురువారం జరిగిన దశదిన కర్మ రోజున బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంతల అశోక్, బత్తిని నరేష్, జంపాల రాజు, బత్తిని సొమ్మల్లు, కల్లెం నరసింహులు, బత్తిని పరిసరాములు (ఫీల్డ్ ), బత్తిని మదన్, జున్ను సంపత్, దేవసాని నరేష్, బత్తిని కిరణ్, బత్తిని అనిల్, పందిబోయిన సురేష్, జనగాం సంతోష్, నీరటి శ్రీను, పూజారి ఎల్ల గౌడ్, కుటుంబ సభ్యులు బెల్లంకొండ శ్రీనివాస్, బెల్లంకొండ వెంకన్న, బెల్లంకొండ సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీఏ శాఖలో సభ్యుడిగా నియమకానికి ప్రత్యేక కృతజ్ఞతలు

**చిలువేరు అభిగౌడ్**





**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 3** జిల్లాలోని ఆర్.టి.ఎ శాఖలో సభ్యుడిగా పి నియామకానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్రబీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మిని వారి నివాసంలో చిలువేరు.అభిగౌడ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాను.ఈసంద ర్భంగా బాలలక్ష్మి మాట్లాడుతూ, ప్రజలకి సేవ చేయడంలో యువకులందరూ ముందుండాలని రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. బైక్ నడిపే వారితో పాటు వెనక కూర్చున్న వారు కూడా హెల్మెంట్ ధరించే విధంగా జిల్లాలో అవగాహన కల్పించాలని కోరారు.

# లో ఓల్టేజ్ సమస్యను తీర్చిన విద్యుత్ శాఖ అధికారులు

**రూ.16 లక్షల వ్యయంతో 4 ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు**



**కాటారం,ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఓల్టేజ్ సమస్యతో బాధపడుతున్న స్థలాలను గుర్తించి గురువారం రోజున విద్యుత్ శాఖ అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో బాగంగా 16 లక్షల వ్యయంతో అయ్యప్ప టెంపుల్ రోడ్, హనుమాన్ నగర్, మాంటెస్సొరి స్కూల్,హమాలీ వాడ లలో నాలుగు చోట్ల నాలుగు ట్రాన్స్ ఫార్మర్ లు బిగించి లో ఓల్టేజ్ సమస్య లేకుండా చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఎస్ఈ భూపాలపల్లి,మల్చూరు,డిఈ భూపాలపల్లి, పాపిరెడ్డి,ఏడిఈ నాగరాజు,ఏఈ ఉపేందర్,విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరాంపల్లి తెనుగు వాడలో నీటి కొరత

**కాటారం,ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని దేవరాంపల్లి గ్రామం లోని తెనుగు వాడలో గత కొద్ది రోజులుగా నీటి కొరతతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నామని తెనుగువాడ వాసులు ఒక ప్రకటనలో తెలియజేసాడు.ఇప్పటికైనా నాయకులు,అధికారులు స్పందించి వెంటనే తెనుగువాడకు నీటి కొరత లేకుండా చూడాలని తెనుగువాడ వాసులు కోరుతున్నారు.



# జెడ్పీహెచ్ఎస్ కంబాలపల్లిలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ









**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 3,నవభూమి ప్రతినిధి:** జెడ్పీ హెచ్ఎస్ కంబాలపల్లి పాఠశాలలో పీఎం శ్రీ పథకం ఆధ్వర్యంలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హిందీ స్కూల్ అసిస్టెంట్ తాక్కేళ్లపల్లి వీరభద్రం సమర్థవంతంగా నిర్వహించారు.కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. హర్యానా రాష్ట్ర సంస్కృతి, ఆహారపద్ధతులు, భాషను పరిచయం చేయడం జరిగింది. హర్యానా వంటకాల ప్రదర్శనతో పాటు, హర్యానా భాషలో కొన్ని పదాలు, వాక్యాలు నేర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీ. ఉప్పలయ్య, ఎమ్‌డీ. సోహెన్ బీ, ఆర్. శ్రీధర్ రెడ్డి, కె. శ్రీనివాసరావు, ఏ. సతీష్ కుమార్, సోమేశ్వర్, ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహాత్మాగాంధీ,అంబేద్కర్‌ల రాజ్యాంగాలను గౌరవించుదాం

**చింతకానిలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాలు**

**కాటారం,ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం చింతకాని గ్రామంలో ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు గురువారం రోజున చింతకాని గ్రామంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీ చెన్న కేశవ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు..మహాత్మాగాంధీ , అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని పేర్కొన్నారు.ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందన్నారు.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎస్సీ సెల్ నాయకులు,ఎస్టీ సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




# ట్రాఫిక్ రూల్స్ పాటించరో.. రాకపోకలు సాగించరో

**ట్రాఫిక్ రూల్స్‌పై అద్భుతమైన పాట రాసిన కవి గాయకుడు చీకట్ల శంకర్**



**మహాముత్తారం ఏప్రిల్ 3 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన కవి, గాయకుడు చీకట్ల శంకర్ అంధుడైనప్పటికీ తనకున్న ప్రతిభతో ఇప్పటికే అనేక పాటలు రాసి సమాజాన్ని చైతన్యవంతం చేస్తున్నాడు. ప్రస్తుతం ట్రాఫిక్ రూల్స్ పై అద్భుతమైన పాట రాశాడు. ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించి ప్రమాదాలను నివారించాలని అతను రాసిన పాట పలువురిని ఆలోచింపజేస్తుంది. ట్రాఫిక్ రూల్స్ పాటించరో, రాకపోకలు సాగించరో.. ఓవర్ స్పీడ్ పోవద్దురో, ఓవర్ టేక్ చెయ్యొద్దురో, రోడ్డు నిబంధన ఉల్లంఘించదు, చట్టారీత్యా అది నేరమురో...అని ఈ పాటలో రోడ్డు భద్రత నిబంధనలు గూర్చి శంకర్ చాలా చక్కగా తెలియపరచాడు. బైక్ నడిపేవారు హెల్మెంట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని ఆయన తన పాట ద్వారా వాహనదారులను ప్రజలను మేలుకొలుపుతున్నాడు. తను అంధుడైనప్పటికీ మంచి రచనలతో పాటలతో సమాజాన్ని ఆలోచింపజేస్తున్న చీకట్ల శంకర్ ను పలువురు అభినందిస్తున్నారు.

# నేడు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ

**కాటారం,ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:**కాటారం సబ్ కలెక్టర్ పరిధి లోని గ్రామాల ప్రజల అందరికి తెలియ చేయునది ఏమనగా తేది.04/04/2025 శుక్రవారం రోజున సాయంత్రం 3.00 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు కావున అయిదు మండలాల ( కాటారం, మహదేవపూర్,మహాముత్తారం,మల్హార్ రావు, పలిమెల) లకు సంభందించిన లబ్దిదారులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్స్ లో నిర్వహించ బడునని తెలియజేశారు.కావున అందరు ఇట్టి కార్యక్రమానికి హాజరు కాగలరని కాటారం తహసీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలియ జేసాడు.

# వేయి స్తంభాల శ్రీ సీతారామచంద్రస్వామికి 'లక్ష పుష్పార్చన'

**హనుమకొండ నవభూమి :** చారిత్రక వేయి స్తంభాల రుద్రేశ్వరాలయంలో వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణ బ్రహ్మోత్సవాలు 5వ రోజుకు చేరుకున్నాయి. గురువారం ఉదయం స్వామివార్లకు ప్రత్యేక పూజలు పండితులు గుదిమెళ్ల విజయ్‌కుమారాచార్యులు నిర్వహించి శ్రీసీతారామచంద్రస్వామిని రాజీవలోచనుడిగా అలకరించి హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా భక్తులందించిన లిల్లీ, చామంతి, 3 రకాలు గులాబీ, కనకాంబరాలు, సెంటుమల్లెలు, లక్ష పుష్పాలతో లక్ష రామనామస్తోత్రాలు సీతాలక్ష్మణస్తోత్రాలతో లక్షపుష్పార్చన వైభవంగా నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. అనంతరం స్వామివారికి చిత్రాన్న నైవేద్యం సమర్పించి నీరాజన మంత్రపుష్పాలు, మహిళలు మంగళహారతులు స్వామివారికి సమర్పించారు. అర్చకులు గంగు మణికంఠశర్మ, ప్రణవ్‌లు వైదిక కార్యక్రమాలు నిర్వర్తించారు. ఆలయ ఈవో డి.అనిల్‌కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.



## ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

**అసలైన తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం వెంటనే గుర్తించాలి**

**తెలంగాణ ఉద్యమ ఐక్య జేఏసీ మండల అధ్యక్షులు పన్నీరు యాకన్న**



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 03** జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలోని తెలంగాణ ఉద్యమ ఐక్య జేఏసీ మండల అధ్యక్షులు పన్నీరు యాకన్న విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ ఐక్య జేఏసీ మండల అధ్యక్షులు పన్నీరు యాకన్న మాట్లాడుతూ..ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యం అయిందని అసలైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు 250 గజాల ప్లాటు ఇచ్చి వారిని గౌరవిస్తామని స్వయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి 16 నెలల కాలం గడుస్తున్న ఎలాంటి స్పష్టతా ఇవ్వకుండా ఉద్యమకారులను విస్మరించడం సబబు కాదని,తక్షణమే ఇచ్చిన మాట ప్రకారం జూన్ 2 లోపు ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేసి వారి సేవలను రాష్ట్ర ప్రభుత్వం వేడుకలుగా నిర్వహించాలని,లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఐక్య జేఏసీ సభ్యులు రాపోలు రాము, బొగ్గారపు నాగరాజు, యతిపతి శ్రీకాంత్,గజ్జి సంతోష్ కొత్తకొండ వాసు,కమ్మగాని వెంకటేశ్వర్లు, కమ్మగాని (చుక్క) వెంకన్న,గాంధారి నాగన్న,సోమన్న,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

### యునిక్ డిసెబిలిటీ ఐడీ పోర్టల్లో తప్పులు దొర్లకుండా

# వివరాలు నమోదు చేయాలి

- ఇసుక తరలింపు ట్రాక్టర్లకు జీపీఎస్ ఖచ్చితంగా ఉండాలి
- పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 3** యూనిక్ డిసెబిలిటి ఐడి పోర్టల్లో తప్పులు దొర్లకుండా వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ – సెర్ప్, ప్రభుత్వజనరల్ఆసుపత్రిఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎంపిడిఓలు,ఎంపీఓలు, ఏపీఎంలు, సీసీలు, మీ–సేవా ఆపరేటర్లు, దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులతో యునిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డు ( యు డీ ఐ డి) సదరం (21డీ) క్యాంపులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,. యునిక్ డిసెబిలిటీ ఐడీ(యూడీఐడీ) కార్డుల జారీలో డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.స్వావలంబకార్డు.గౌట్.ఇన్ వెబ్సైట్ ద్వారా కొత్త దరఖాస్తులను ఆహ్వానిస్తోందని, అలాగే ఇదే పోర్టల్ లో పీడబ్ల్యూడీ లాగిన్ మాడ్యూల్లో దివ్యాంగులకు సంబంధించిన వివరాల్లో మార్పులు,చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు.అలాగే ఈ పోర్టల్లో దివ్యాంగుల పూర్తి వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా స్పష్టంగా, అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, పీడబ్ల్యూడీ యాక్ట్ – 2016 ప్రకారం అనర్హులకు ఈడిసెబిలిటీ కార్డులను ఇస్తే, అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అంతకుముందు వారందరికీ పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు.అనంతరం ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఏపీఎంలు, సీసీలతో ఇందిరమ్మ ఇళ్లు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, పింఛన్లు, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తదితరాలపై సమీక్షించారు.ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇళ్లపథకంకింద12మండలాల్లోని ఎంపిక చేసిన గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్, గ్రౌండింగ్ ప్రక్రియను సత్వరమే పూర్తిచేయాలన్నారు. అలాగే ప్రజాపాలన గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో లేకుండా సర్వేను, యాప్లో వివరాల నమోదు వంటి వాటిని సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక తరలింపులో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఆయా రూట్లలో సజావుగా నిర్వహించాలని అన్నారు, అలాగే ఇసుక ట్రాక్టర్లకు జీపీఎస్ ఖచ్చితంగా ఉండాలని,ఏగ్రామానికి ఇసుకను తరలిస్తున్నారో ఆరాకపోకలకు సంబంధించిన గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.జిల్లాలో ఐకేపీల ద్వారా 157 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. వాటిలో అందుకు కావలసిన ప్యాడి క్లీనర్లు, గన్ని సంచులు, కాంటాలు, తదితర మౌలిక వసతులను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా పెండింగ్లో గల వృద్ధాప్య పింఛన్లు,వితంతు పింఛన్లు శాశ్వత వలస పింఛన్లు, స్వయం సహాయక సంఘాల మహిళలకు బీమా దరఖాస్తులను ఈనెల10 లోగా పూర్తిచేయాలన్నారు.ఏకరూప దుస్తుల కుట్టుప్రక్రియలోవిద్యార్థుల కొలతలను త్వరగా తీసుకోవాలని,అయిపోయిన వాటివి దర్జీలు నాణ్యతతో కుట్టు పని మొదలుపెట్టాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ కింద నిర్దేశించిన లక్ష్యాలను మేరకు పనులు పూర్తిచేయాలని, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.వేసవి కార్యా చరణ ప్రణాళికను సరైన విధంగా అమలు చేయాలని,తాగునీటికి ఇబ్బందులులేకుండా చూసుకోవాలని, నర్సరీలను సక్రమంగా నిర్వహిస్తూ, మొక్కలను సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఏ వసంత, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, గృహనిర్మాణ పీడీ మాతృ నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, తదితరులు పాల్గొన్నారు

# చరిత్రలోనే చిరస్థాయిగా సన్నబియ్యం పంపిణీ

- సద్వినియోగం చేసుకోవాలి దళారులకు అమ్ముకోవద్దు
- దేశంలోనే ఏకైక తెలంగాణ రాష్ట్రం
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం శ్రీహరి

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 3** సన్న బియ్యం పంపిణి చరిత్రలోనే రాష్ట్ర ప్రభుత్వం చిరస్థాయిగా నిలిచి పోతుందని మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి కొని యాడారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రాష్ట్రంలో పెద్దవాళ్లు, పేదవాళ్లు అనే తేడా లేకుండా అందరూ ఒకే రకమైన అన్నం తినాలనే ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.గురువారం వేలేరు మండలం గుండ్లసాగర్, సోడాషాపల్లి, వేలేరు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు నిర్వహించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై. రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఆనాడు 2 రూపాయలకు కిలో బియ్యం ఎన్టీ రామారావు ఇచ్చి ఎలా గుర్తుండి పోయారో ఈనాడు సన్న బియ్యం పంపిణీ చెస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పేరు కూడా అదే స్థాయిలో గుర్తుండిపోతుందన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన దొడ్డుబియ్యం అక్రమమార్గల్లో రాష్ట్రం,దేశందాటి పోతున్న నేపథ్యంలో ప్రభుత్వం అందించే బియ్యం పేదల కడుపు నింపాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఒక్కరికీ 6కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారంచుట్టారనితెలిపారు.దేశంలోఏరాష్ట్రం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం చేసిందని సన్నబియ్యం పంపిణీలో ఎలాంటి అవినీతి,అక్రమాలకు తావులేకుండాపంపిణీ జరగాలని ప్రభుత్వంఅందించే సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వచ్చే వర్షా కాలంలోపు మల్లన్న గండి లిఫ్ట్ పనులను పూర్తి చేసి వేలేరు, చిల్పూర్ మండలాలకు సాగునీరు అందించే బాధ్యతనాదని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధిని గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు. ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి ప్రతీ రోజు నియోజకవర్గ ప్రజలకుఅందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నాని వెల్లడించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాలువల వెంట తిరుగుతూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కాలువల నిర్మాణం, పూడికతీత, చెట్లతొలగింపు వంటి పనులను వేగవంతం చేసి పంటలకు సాగునీర%శీ%దించే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. మరో ఏడాది కాలంలో నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్దే ఏకైక ఎజెండా అని, నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే వరకు విశ్రమించనని పేర్కొన్నారు.ఈకార్య క్రమంలో అధికారులు, నాయకులు, కార్య కర్తలు,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాముత్తారం ఏప్రిల్ 3 నవభూమి** మహాముత్తారం మండలంలోని వివిధ గ్రామాల విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా తేది: 04.04.2025 రోజున 11%ఎజ% పోలంపల్లి మరియు కనుకునూరు ఫీడర్లలో విద్యుత్ లైన్ మరమ్మత్తులు మరియు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం కారణంగా నేటి ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని మండల విద్యుత్ అధికారులు తెలియజేశారు. కావున పోలంపల్లి, కోనంపేట, మహబూబ్ పల్లి, రెడ్డిపల్లి గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి అనేక చర్యలు : ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**దామెర-నవభూమి:** మండలంలోని ల్యాదెళ్లలో ఎస్సారెస్పీకి చెందిన భవనాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇవాళ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని అన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా మహిళలకు కుట్టు శిక్షణ, అల్లికలు తదితర రంగాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక్కడ ఏర్పాటు చేసే శిక్షణ కేంద్రం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తుందని అన్నారు.అనంతరం శిక్షణ కేంద్రంలో తాగునీటి వసతి, మొక్కల పెంపకం, విద్యుత్తు ఏర్పాటు పనులను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ నెల 15వ తేదీ తర్వాత శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, పరకాల ఆర్డిఓ నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో కల్పన తదితరులు పాల్గొన్నారు.

# తిండిలో తేడా వద్దనే సన్నబియ్యం పంపిణీ

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా
- మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- ప్రతి ఒక్కరు సన్న బియ్యం తీసుకోవాలి



**మంగపేట, ఏప్రిల్ 03నవభూమి:** ధనికుడు పేదవాడు ఒకే రకమైన బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.జిల్లాలోని పలు ప్రాంతాలలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన పేదలు అనేక ఇబ్బందులు గురయ్యారని, పేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు సరిపడా సన్న వదలను రైతులు పండించారని, రైతులు పండించిన సన్న వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించి తిరిగి పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 2013 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి ఉచితంగా బియ్యం ఇవ్వాలని నిర్ణయించడంతో రాష్ట్రంలో కేంద్రం లో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అదే తరహాలో పనికి ఆహార పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను అందించాలని నిర్ణయం చేసి మొదటి దఫాగా 6 వేలు ఇప్పటికే అందించడం జరిగిందని రానున్న రోజులలో మరో ఆరువేల రూపాయలు అందిస్తామని అన్నారు. కూలి పనికి వెళ్తున్న కూలీలు తమ పేర్లను తప్పక నమోదు చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల లోని మహిళలు పలు వ్యాపారాలు చేసుకోవడానికి ఇప్పటికే జిల్లాలో 251 కోట్ల రూపాయలను అందించామని, 9 కోట్ల వడ్డీ రూపాలను వారి ఖాతాలో జమ చేశామని అన్నారు. రేషన్ కార్డు లేని నిరుపేదలకు రానున్న రోజులలో నూతన రేషన్ కార్డులను అందిస్తామని స్పష్టం చేశారు.కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అర్షించదగ్గ విషయమని అన్నారు.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ మంగపేట, కన్నాయిగూడెం ( గ్రామం చింతగూడెం) కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు,ఏటూర్ నాగారంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క. జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ డిఎం రాంపతి, తహసిల్దారులు రవీందర్ రెడ్డి, ఎం వేణుగోపాల్, ఎంపీడీవోలు రామకృష్ణ, రాజ్యలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రజతోత్సవ మహాసభ దద్దరిల్లాలె..

**ఆత్మకూరు, నవభూమి:** ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, అభిమానులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలోని ఆయన నివాసంలో నియోజకవర్గ స్థాయి, సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలైనా వాటిని అమలుచేయడం లేదన్నారు.అందుకే రేవంత్ సర్కారుపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతకు భయపడే స్థానిక సంస్థ ఎన్నికలకు పోవడం లేదని ఆరోపించారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు తిరిగిలేని పరిస్థితుల్లో ఉన్నారని స్థానిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు కొంతకాలం ఓపికతో, సమన్వయంతో ఉండాలన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. పార్టీ బలోపేతం కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ ఉండగా ఉంటుందన్నారు.ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. రేపటి నుంచి ఆయా మండలాల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామాల్లో వెళ్లి సమావేశాలు నిర్వహించాలన్నారు. ఏ గ్రామం నుంచి ఎంత మంది పార్టీ శ్రేణులు సభకు వస్తున్నారో, కావాల్సిన వాహనాలు, ఎన్నో జాబితా సిద్ధం చేసి ఇవ్వాలని కోరారు. సమావేశంలో పరకాల, పరకాల మున్సిపాలిటీ, ఆత్మకూరు, దామెర, నడికూడ, సంగెం, గీసుగొండ, గ్రేటర్ పరిధిలోని 15, 16, 17 డివిజన్లలోని సమన్వయకమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.25 ఏండ్ల చరిత్ర ఆవిష్కృతం ఎల్కతుర్తిలో నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభలో 25 ఏండ్ల పార్టీ చరిత్ర ఆవిష్కృతం కానుంది. దేశంలోనే అతిపెద్దదిగా ఎల్కతుర్తి సభ కీర్తి గడించబోతున్నది. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తే, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అధోగతి వైపు సాగుతున్నది. ప్రస్తుత పాలకుల పుణ్యమా అని అటు సాగు, ఇటు తాగు నీళ్లకు ప్రజలు అల్లాడిపోతున్నారు. కేసీఆర్‌ను వదలుకొని తాము తప్పు చేశామని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ వచ్చిన తర్వాతే హైదరాబాద్, వరంగల్‌తో పాటు గ్రామీణ ప్రాంతాలు బాగుపడ్డాయి. ఇప్పుడు చూద్దామన్నా అభివృద్ధి పనుల జాడ కనిపించడం లేదు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నీ మరిచిపోయింది. రజతోత్సవ సభకు లక్షలాదిగా జనం తరలివచ్చి ఈ ప్రభుత్వానికి హెచ్చరికను పంపాలి.దేశంలోనే ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఈ మహాసభ జరగబోతున్నది. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసే దిశగా మనందరం కలిసిపోరాడాల్సిన అవసరం ఉంది. రజతోత్సవ సభ ఉమ్మడి వరంగల్ పరిధిలో జరగడం సంతోషించాల్సిన విషయం. సభ విజయవంతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి. హనుమకొండ, ఎల్కతుర్తి పరిసర ప్రాంత ప్రజలు అత్యవసరమైతేనే రోడ్లపైకి రావాలి. ఇంత పెద్ద సభకు స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులకు కృతజ్ఞతలు.ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ మంత్రి సమష్టి కృషితో సక్సెస్ చేద్దాం..ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులతో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ సమావేశమై అనేక సూచనలు చేశారు. వారు ఇచ్చిన సూచనలను పాటించి సభ విజయవంతానికి అందరం సమష్టిగా కృషి చేద్దాం. గతంలో అనేక సభలను విజయవంతం చేసిన అనుభవం మనకుంది. అదే అనుభవంతో ఈ రజతోత్సవ మహాసభను సైతం కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిద్దాం. తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్సీ అతిపెద్ద సభగా కీర్తికెక్కాలి ప్రపంచంలో ఐదు అతి పెద్ద సభలు జరిగితే, అందులో ఒకటి గతంలో మనం వరంగల్‌లో నిర్వహించాం.

